సమస్యల 'వేదిక'

- అపరిశుభ్ర వాతావరణంలో ముస్తాబాద్ రైతువేదిక
- మరుగుదొడ్లున్నా నీటి వసతి లేదు
- ప్రహరీ లేక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..


పిచ్చి మొక్కలతో రైతువేదిక పరిసరాలు



ముస్తాబాద్‌లోని రైతువేదిక

ముస్తాబాద్: మండలకేంద్రంలోని రైతువేదికలో సమస్యలు కొలువుదీరాయి. నాలుగేళ్ల క్రితం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం తహసీల్ కార్యాలయాన్ని కూల్చివేసి, ఇక్కడ రైతువేదిక నిర్మించింది. చుట్టు ప్రహరీ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. రైతువేదిక వెనుకాల నిర్మించిన మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయి. రన్నింగ్ వాటర్ లేక వాటిని అధికారులు వినియోగించుకోవడం లేదు. రైతువేదిక చుట్టూ చెత్తాచెదారం ఉంది. వీధి కుక్కలు, పందుల ఇక్కడ ఆవాసంగా మారింది. వర్షాకాలం కావడంతో గడ్డి, పిచ్చిమొక్కలతో రైతువేదిక దర్శనమిస్తోంది. రైతు వేదికలోనే వ్యవసాయ కార్యాలయం ఉంది. వారికి మరుగుదొడ్లు లేక మహిళా ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. మరుగుదొడ్లపై ఉన్న ట్యాంక్, పైపులు పగిలిపోయాయి. వ్యవసాయశాఖ కోసం కేటాయించిన రెండు గదులు కూడా ఊడ్చేవారు లేరు. దుమ్ము, ధూళితో నిండిపోయింది. అధికారులు, ఉద్యోగులు రావడం వెళ్లడమే తప్ప కనీస నిర్వహణ లేక రైతువేదికకు వచ్చేవారు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై వ్యవసాయాధికారి దుర్గరాజు మాట్లాడుతూ నిర్వహణకు నిధులు రాలేదన్నారు. పారిశుధ్యం కోసం పంచాయతీ అధికారులకు నివేదించామన్నారు.

సౌకర్యాలు కల్పించాలి



ముస్తాబాద్ రైతువేదికలో కనీస వసతులు కల్పించాలి. రైతువేదికకు వచ్చే మహిళా ఉద్యోగులు, రైతులు ఇబ్బంది పడుతున్నారు. మరుగుదొడ్లు, నీటి సౌకర్యం లేకపోవడంతోపాటు పారిశుధ్య నిర్వహణ లేదు. నిత్యం ఎంతో మంది రైతులు వచ్చే వేదిక వద్ద సౌకర్యాలు కల్పించాలి.
– సింగపూర్ సత్తయ్య, ముస్తాబాద్

అధికారులకు నివేదించాం



రైతువేదికలో మరుగుదొడ్లు, పారిశుధ్యంపై పంచాయతీ అధికారులకు తెలిపాం. కోతులు ట్యాంక్, పైపులైన్లు ధ్వంసం చేశాయి. రైతువేదిక మెయింటెన్స్‌కు ఎలాంటి నిధులు రావడం లేదు. అటెండర్, స్వీపర్ లేరు. దీంతో ఇబ్బందిగా మారింది. అధికారులకు ఇక్కడి పరిస్థితులు నివేదించాం.
– దుర్గరాజు, మండల వ్యవసాయాధికారి, ముస్తాబాద్

క్లుప్తంగా

పేదల సంక్షేమమే లక్ష్యం


28వ వార్డులో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న కల్లూరి చందన

సిరిసిల్లటౌన్: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆపార్టీ మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు కల్లూరి చందన అన్నారు. బుధవారం 28వ వార్డు పత్తిపాక వీధి, సిద్దులవాడలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వార్డులో 96 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ కడం కళావతి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.
సిరిసిల్ల అర్బన్ : పట్టణంలోని 31వ వార్డులో లబ్ధిదారులకు కాంగ్రెస్‌పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కోడం అరుణ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నూతన రేషన్‌కార్డులను అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాజా, రేషన్ డీలర్ మంచికట్ల సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

'కేకేను విమర్శిస్తే సహించం'


మాట్లాడుతున్న బాల్‌రెడ్డి

ముస్తాబాద్: నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిపై విమర్శలు చేస్తే సహించేది లేదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కేకే మహేందర్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు చేసిన తప్పిదాలను అధికారులు సరిచేస్తే కక్ష రాజకీయాలు అనడం అవివేకమన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి, అభివృద్ధి కోసం కృషిచేస్తున్న మహేందర్‌రెడ్డిని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు అనిత, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సింలు, భానుచందర్, దీటి నర్సింలు, బాల్‌రెడ్డి, సద్ది మధు, దుబ్బాక రాజు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రిని కలిసిన మధ్యాహ్న భోజన కార్మికులు

ముస్తాబాద్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను ఢిల్లీలో బుధవారం కలిసినట్లు మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు గొట్టి సంతోష తెలిపారు. మెస్ చార్జీలు పెంచాలని, వేతనాలు పెంచి ఆదుకోవాలని కోరామన్నారు. విద్యాశాఖ మంత్రితో చర్చించేలా సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

రూ.500కే బ్యాంకు ఖాతా

సిరిసిల్ల అర్బన్ : పట్టణంలోని పెద్దూరులో ఎస్‌బీఐ బ్యాంకు ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటలకు రూ.500లకే బ్యాంకు ఖాతా ఇవ్వనున్నట్లు మాజీ కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ తెలిపారు. 8,9 వార్డులకు చెందిన ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీరో అకౌంట్ కావాల్సిన వారు ఆధార్, పాన్‌కార్డు, గుర్తింపు కార్డు, జిరాక్స్‌లతో పాత గ్రామ పంచాయతీ వద్దకు రావాలని కోరారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి


ఆర్‌ఐకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

తంగళ్లపల్లి: ఉపాధ్యాయ సంఘాల సమస్యలను పరిష్కరించాలని యూఎస్‌పీసీ సంఘాల నాయకులు శ్రీరామ్ అశోక్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ఆర్‌ఐకి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయులు బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలన్నారు. సీపీఎస్ విధానం రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. రిటైర్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఇక్కడ పర్కాల రవీందర్, ఉపేందర్, కారణ్, బాలరాజు, సుధీర్, శ్రీనివాస్, మధుసూదన్, తదితరులున్నారు.

కోతకు గురైన రోడ్డుకు మరమ్మతు
బోయినపల్లి: బోయినపల్లి నుంచి వేములవాడ వెళ్లే రోడ్డులో బోయినపల్లి కల్వర్టు మూల వద్ద బీటీరోడ్డు చివరన కోతకు గురైంది. మరమ్మతులు చేపట్టాలని ఈనెల 12న సాక్షిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన బూర్గుపల్లికి చెందిన ముద్దం ప్రసాద్ కోతకు గురైన రోడ్డుపై మట్టి పోయించి నేర్పించాడు. దీంతో యువకుడిని పలువురు అభినందించారు.



ప్రతిభకు పేదరికం అడ్డుకారాదు

- ఇన్నోవేషన్ విద్యార్థులకు ఆర్థిక చేయూత


ఆర్థికసాయం అందిస్తున్న పర్శ హన్మండ్లు

గంభీరావుపేట: ప్రతిభకు పేదరికం అడ్డుకారదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు అన్నారు. గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు తమదైన రీతిలో రూపొందించిన ఇన్నోవేషన్‌లకు జాతీయ, రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం గర్వకారణమన్నారు. బుధవారం పాఠశాలకు చెందిన సుప్రియ, మధుప్రియ, శ్రీచైత్రలకు రూ. 5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా హన్మండ్లు మాట్లాడుతూ.. విద్యార్థులు తమ కిష్టమైన రంగాన్ని ఎంచుకొని రాణించాలన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయన్నగారి నారాయణ, సైన్స్ గైడ్ టీచర్ సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి విజయలక్ష్మీ, మండల అధ్యక్షుడు హమీద్, నాయకులు భూమరాజం, అజ్మీర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



గంభీరావుపేట: విద్యాసంస్థలను మూసివేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

వేములవాడ అర్బన్/గంభీరావుపేట/ఎల్లారెడ్డిపేట/ఇల్లంతకుంట/వీర్నపల్లి: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ సంజన అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ వేములవాడలో విజయవంతమైందన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వేములవాడ మండల అధ్యక్షుడు సామల్ల సాయి భరత్, కార్యదర్శి కడారి శివ తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలను స్వచ్ఛందంగా మూసి బంద్ పాటించారు. కార్యక్రమంలో నాయకులు అలకుంట కృష్ణ, మధు, మిట్టపల్లి ప్రశాంత్, రాకేష్, వెంకటేష్, రవి, తేజ, సాయిచరణ్ తదితరులున్నారు. ఎస్ఎఫ్ఐ చేపట్టిన విద్యా సంస్థల బంద్ గంభీరావుపేట మండలంలో విజయవంతమైంది. మండల ఇన్‌చార్జి అరుణ్, రాహుల్, దీపక్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.ఇల్లంతకుంట మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల బంద్ కార్యక్రమంలో జిల్లా ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి మంద అనిల్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. వీర్నపల్లి మండలకేంద్రంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ నాయకులు కిరణ్ అన్నారు. ఎస్ ఎఫ్ఐ నాయకులు వర్షిత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కు అందజేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లిలో సీఎం సహాయనిధి చెక్కులను పలువురికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ సెల్ పాధ్యక్షులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి అన్నారు. జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్, నాయకులు గుడ్ల శ్రీనివాస్, అందే బాబయ్య, పందిర్ల సుధాకర్‌గౌడ్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

● సన్మానం
సిరిసిల్లటౌన్: రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా సంపత్ రావు ఎన్నికపై హర్షం వ్యక్తంచేస్తూ బుధవారం సిరిసిల్ల పేట (పీఈటీ అసోసియేషన్) ఆధ్వర్యంలో జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. పేట టీఎస్ అధ్యక్షుడు అనిల్ గౌడ్, సెక్రెటరీ డేవిడ్సన్, ప్రైవేట్ పీఈటీ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మదీన్, కార్యదర్శి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

● అవార్డు గ్రహీతలకు ..
గంభీరావుపేట: తెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో తెలుగు వెలుగు మహానంది అవార్డులు అందుకున్న మండలకేంద్రానికి చెందిన చేపూరి సంతోష్‌చారి, నర్మాలకు చెందిన బొంగు మల్లేశం యాదవ్‌లను మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, మండల అధ్యక్షుడు హమీద్, నాయకులు గంగి స్వామి, దేశెట్టి రాజశేఖర్, ఎల్లే బాలక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

● నేడు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం
ఇల్లంతకుంట: మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు 24, 25, తేదీల్లో ప్రైమరీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి చెప్యాల శ్రీనివాస గౌడ్ బుధవారం తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆగస్టులో 22, 23 తేదీల్లో, సెప్టెంబర్‌లో 16, 17, నవంబర్‌లో 21,22, డిసెంబర్‌లో 18, 19 తేదీలలో, జనవరిలో 23, 24, ఫిబ్రవరిలో 20, 21తేదీల్లో ప్రైమరీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు జరుగుతాయని ఆయన తెలిపారు.

● అధ్యక్షుడిగా తిరుపతి
సిరిసిల్లటౌన్: జిల్లా ఆంగ్లభాష ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు బుధవారం జరిగాయి. గీతానగర్ బాలికల పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చేరాల తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వినయ్ దర్ రాజు ఆధ్వర్యంలో ఎన్నికలు జరిపారు. ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ, మంద పద్మలత, ప్రధాన కార్యదర్శిగా రాజు లింగాల, జాయింట్ సెక్రటరీలుగా, పాలమరు తిరుపతి, కవిత, కోశాధికారిగా ఆడెపు గణేశ్, రాష్ట్ర సలహాదారులుగా గన్నమనేని శ్రీనివాస్ రావు, మీనాక్షి, మీడియా ఇన్‌చార్జి ముస్కు సంతోష్‌రెడ్డి, విద్యా సలహాదారు బి.వసంత్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా చేరాల ప్రభాకర్, వసంత్, సబ్బని జయరామ్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. .

● ఆర్థికసాయం అందజేత
రుద్రంగి: మండలకేంద్రానికి చెందిన దాసరి భూమేశ్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి రుద్రంగికి చెందిన యువకులు రూ. 37వేలు ఆర్థికసాయంగా అందించారు.

● పిచ్చికుక్కల దాడిలో లేగదూడ మృతి
చందుర్తి: మండలంలోని బండపల్లికి చెందిన కటకం మల్లికార్జున్, కటకం వేణు అనే రైతులకు చెందిన లేగ దూడలపై బుధవారం పిచ్చికుక్కలు దాడి చేయడంతో ఓ లేగ దూడ మృతిచెందింది. పిచ్చికుక్కల దాడిలో లేగదూడ మృతి చెందడంతో రైతుకు సుమారు రూ.15వేల వరకు నష్టం వాటిల్లిందని వాపోయారు. అధికారులు దృష్టిసారించి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని రైతులు కోరారు.

కేన్సర్ బాధితులకు కలెక్టర్ ఆర్థిక సాయం


బాధితురాలికి చెక్కు అందజేస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ

సిరిసిల్లకల్చరల్/ఎల్లారెడ్డిపేట: జిల్లాలో కేన్సర్‌తో బాధపడుతున్న ఇద్దరు మహిళలకు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ ఆర్థిక చేయూతనిచ్చి ఆదుకున్నారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాలకు చెందిన నిరంక స్వప్న, కోనరావుపేట మండలం వట్టిమల పరిధిలోని అజ్మీరతండాకు చెందిన అజ్మీర కళ కేన్సర్ వ్యాధితో బాధపడుతూ సాయం కోసం కలెక్టర్‌కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ అజ్మీర కళకు రూ.లక్ష, స్వప్నకు రూ.75వేలు అందజేశారు. సత్వరం స్పందించి సాయం చేసిన కలెక్టర్‌కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

కెమిస్ట్ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షుడిగా రాజయ్య


రాజయ్య

ఎల్లారెడ్డిపేట: మండల కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన బొమ్మకంటి రాజయ్య ఎన్నికయ్యారు. మండలకేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా పొన్నాల బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా అల్వాల రాజు, కొండ ఆంజనేయులుగౌడ్, కోశాధికారిగా రామ భీమేశ్వర్, కార్యవర్గం సభ్యులుగా దేవేందర్, సాగర్, పరమేశ్వర్‌రెడ్డి, రాజేశం, నారాయణ, సాయికృష్ణ, సలహాదారులుగా బొమ్మకంటి రాజేశం, లింగంలు ఎన్నికయ్యారు.

బైండోవర్ ఉల్లంఘనకు జరిమానా

కోనరావుపేట: బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి జరిమానా విధించినట్లు ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ ఎం.శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని మల్కపేట మర్రిమడ్లకు చెందిన సకినాల నర్సవ్వ గతంలో నాటుసారా విక్రయిస్తూ పట్టుబడగా తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. మళ్లీ నాటుసారా విక్రయిస్తూ పట్టుబడడంతో తహసీల్దార్ వరలక్ష్మి ఎదుట హాజరుపరచగా రూ.25వేలు జరిమానా విధించినట్లు వివరించారు. ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, కోనరావుపేట, ముస్తాబాద్, గంభీరావుపేట మండలాల్లో నాటుసారా తయారీ, రవాణా చేస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. ఎక్సైజ్ సిబ్బంది రాజేందర్, రాజు, మల్లేశ్, కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

కల్వర్టు వద్ద చెత్త తొలగింపు


చెత్త తొలగిస్తున్న జీపీ సిబ్బంది

బోయినపల్లి: బోయినపల్లి నుంచి వేములవాడ వెళ్లే రోడ్డులో ఉన్న కల్వర్టు పరిసరాల్లో ఎంపీడీఓ భీమ జయశీల ఆదేశాలతో గ్రామపంచాయతీ కార్యదర్శి అనిల్ ఆధ్వర్యంలో బుధవారం రక్షణ చర్యలు చేపట్టారు. కల్వర్టు పైపుల్లోంచి వర్షపు నీరు వెళ్లకుండా చెట్లు పెరగగా జేసీబీతో తీయించారు. దీంతో వర్షపు నీరు సాఫీగా వెళ్తోంది. కల్వర్టు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త తొలగించారు. పైపుల్లో చెత్త పేరుకుపోతే కల్వర్టుపై నుంచి వర్షపు నీరు పారి రాకపోకలకు అంతరాయం కలుగుతుంది.



వేములవాడ పట్టణంలోని బాలానగర్ హనుమాన్ ఆలయం వద్ద వర్షం కురిసినప్పుడల్లా రోడ్డంతా బురదమయంగా మారుతోంది. దీంతో పాదచారులు నడిచేందుకు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ఈ రోడ్డుగుండా మొరం పోసి చదును చేసి ఇబ్బంది లేకుండా చూడాలి.
– నక్క దివాకర్, అడ్వకేట్

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
అన్వేష్, మున్సిపల్ కమిషనర్, వేములవాడ, సెల్ :7995002848

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

'స్థానిక' ఎన్నికల్లో సత్తా చాటాలి


చందుర్తి: మాట్లాడుతున్న ప్రతాప రామకృష్ణ


ఎల్లారెడ్డిపేట : మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

చందుర్తి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. మండలకేంద్రంలోని పురగిరి క్షత్రియ హాల్ మండల శాఖ అధ్యక్షుడు మోకిలే విజేందర్ ఆధ్వర్యంలో బుధవార కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల సంక్షేమానికి బీజేపీ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలకు గడపగడపకూ ప్రచారం చేయాలని కోరారు. అభివృద్ధిలో ప్రభుత్వం కేటాయించే నిధుల్లో 80శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే మంజూరు చేస్తోందని ప్రచారం చేయాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేశ్, వేములవాడ నియోజకవర్గ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా కౌన్సిల్ మెబర్ పోంశెట్టి రాకేశ్, పేరుక గంగాధర్, చింతకుంట గంగాధర్, లోకోజి సతీశ్, గడిగొప్పుల జీవన్ తదితరులు పాల్గొన్నారు.
గంభీరావుపేట: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడాలని బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేశ్ అన్నారు. ఆయన అధ్యక్షతన మండల స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. పార్టీ నిర్ణయించి ఎన్నికల బరిలో నిలిపే అభ్యర్థుల విజయం కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మండల మాజీ అధ్యక్షుడు గంట అశోక్, ప్రధాన కార్యదర్శి మల్లేష్‌యాదవ్, విగ్నేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు ఏలేందర్, మోహన్, నర్సింలు, గణేశ్‌రెడ్డి, నాగరాజుగౌడ్, దుర్గేశ్, చంద్రం, దేవరాజు, పత్తి స్వామి, రాజుగౌడ్, కిషన్‌రావు, సర్వోత్తం, తదితరులు పాల్గొన్నారు.
కోనరావుపేట: బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మిర్యాలకార్ బాలాజీ ఆధ్వర్యంలో ధర్మారంలోని శ్రీనివాస కల్యాణ మండపంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మిర్యాలకార్ బాలాజీ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని సూచించారు. పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల స్థానిక సంస్థల ఎన్నికల ఇన్‌చార్జి సిరికొండ శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కోలా కృష్ణస్వామి, రాష్ట్ర నాయకులు పురుషోత్తరావు, జిల్లా కౌన్సిల్ నెంబర్ గొట్టె రామచంద్రం, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర రావు, మాజీ జెడ్పీటీసీ పల్లం అన్నపూర్ణ, మాజీ వైస్ ఎంపీటీసీ రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జవాజి తిరుపతి గౌడ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేశ్‌గౌడ్, జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి వెంకటి,నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.
ఎల్లారెడ్డిపేట: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు గరిపెల్లి ప్రభాకర్, మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి అన్నారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. జిల్లా కన్వీనర్ పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చందుపట్ల లక్ష్మారెడ్డి, నాయకులు నంది నరేశ్, సంజీవరెడ్డి, పర్శ రాములు, బాలాగౌడ్, ఆంజనేయులు, దయాకర్, బాపిరెడి, రాజిరెడ్డి, రంజిత్, బాపురెడ్డి, కిరణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బోయినపల్లి : మండలంలోని నర్సింగాపూర్ అంబేద్కర్ చౌరస్తా పరిసరాల్లో ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం పట్టుకున్నట్లు ఎస్సై రాజకుమార్ తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ శేఖర్, ఓనర్ సత్తయ్యపై కేసు నమోదు చేసి డ్రైవర్‌ను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు


సిరిసిల్ల అర్బన్: పెద్దూరు ప్రభుత్వ పాఠశాలలో బోనాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఘనంగా బోనాలు


వేములవాడ రూరల్ : వట్టెంల పాఠశాలలో..

సిరిసిల్ల అర్బన్/వేములవాడ రూరల్/ ఇల్లంతకుంట: సిరిసిల్ల పట్టణ పరిధిలోని పెద్దూరు ప్రభుత్వ పాఠశాలలో బోనాల పండగ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పోతరాజుల వేషధారణలు, విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయుడు అంబటి రవీందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. వేములవాడ రూరల్ మండలం వట్టెంల జెడ్పీ ఉన్నత పాఠశాలలో బోనాలు వేడుక నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, పేరెంట్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రేణుక పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండలకేంద్రంలోని హైస్కూల్ విద్యార్థులు బోనాల పండుగ నిర్వహించారు. డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. హెచ్ఎం ప్రేమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోచమ్మ బోనాలు
ఇల్లంతకుంట: గాలిపెల్లిలో రెడ్డి కులస్తులు, ఇల్లంతకుంటలోని బేడ బుడగ జంగాల కులస్తుల ఆధర్యంలో పోచమ్మ బో నాలు నిర్వహించారు. మహిళలు నెత్తిన బో నాలతో డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించారు. పాడి పంటలు బాగా పండాలని వేడుకున్నారు.